# GOVERNMENT DEGREE COLLEGE, KUPPAM.



Dr J Lakshmi Narayana , Principal


## NEWS LETTER, March-2024

| S. No. | Date | Title of the Activity |
|---|---|---|
| 1 | 08-03-2024 | WOMENS DAY CELEBRATIONS |
| 2 | 20.03.2024 | INTENSIVE VOTER AWERNESS CAMPAIGN |
| 3 | 21.03.2024 | WORLD POETRY DAY |
| 4 | 22.03.2024 | BHAGATH SINGH DEATH ANNIVERSARY |
| 5 | | |

INTENSIVE VOTER AWERNESS CAMPAIGN 20-03-2024

టరీలు పాల్గొన్నారు.

## ఓటు హక్కుతో భవిత మారుతుంది




**కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు**

కుప్పం, మార్చి 20: ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా భవితనే మార్చుకోవచ్చని కుప్పంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జే.లక్ష్మీనారాయణ అన్నారు. నెహ్రూ యువకేంద్ర సంఘటన్, యువ భారత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం ఓటు హక్కుపై చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తోపాటు పలువురు వక్తలు మాట్లాడుతూ ఓటు హక్కు ఎంతో పవిత్రమైనదని, అభ్యర్థి గుణగణాలు ఒకటికి రెండుసార్లు నిర్ధారించుకుని ఓటును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువ భారత్ అధ్యక్షుడు ఆర్.వేకాంత్, వైస్ ప్రిన్సిపాల్ వి.నారాయణమూర్తి, గణేశ్, గురుప్రసాద్, శ్రీనివాసులు, చంద్రశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


GOVERNMENT OF INDIA
MINISTRY OF YOUTH AFFAIRS & SPORTS
NEHRU YUVA KENDRA – CHITTOOR –A.P.
&
THEERTHAM YUVA BHARATH ASSOCIATION
INTENSIVE VOTER
AWARENESS CAMPAIGN
KUPPAM BLOCK
On 22nd MARCH,2024
VENUE: THEERTHAM & KUPPAM
GOVT.DEGREE COLLEGE KUPPAM
DONATED
by
B.A (H.E.P)
BATCH: 2019 - 2022


Q9W8+MQC, Chittoor, Andhra Pradesh 517425, India
Chittoor
Andhra Pradesh
India
2024-03-20(Wed) 02:47(pm)
34°C
93°F
PES Institute of Medical Sciences and Research
Beggilipalle
బెగ్గిలిపల్లె
Google

WORLD POETRY DAY     21-03-2024



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవం

**కుప్పం, నేటి ఆయుధం ప్రతినిధి, మార్చి 21,** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కవిత్వం అనేది లలిత కళలలో ఒకటని కవిత్వం మానవునికి మానసిక ఆనందాన్ని కలిగించి, హృదయానందాన్ని కలిగించే అద్భుత ప్రక్రియ కవిత్వమని, ప్రాచీన కవుల నుండి నేటి ఆధునిక కవుల వరకు రచించిన కవిత్వం మానవ సమాజంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులను తీసుకుని వచ్చిందని చెప్పడంలో సందేహం లేదని విద్యార్థులకు హితవు పలికారు. అలాగే వైస్ ప్రిన్సిపల్ శ్రీ వి నారాయణమూర్తి మాట్లాడుతూ సృష్టి రహస్యాలను నుండి సాంకేతిక పరిజ్ఞానం అందినంతవరకు మానవుని నిత్య చైతన్యవంతునిగా చేయడానికి కవిత్వం వితోదీకంగా ఉపయోగపడిందన్నారు. అలాగే తెలుగు విభాగ అధ్యాపకులు డాక్టర్ ఏ చంద్రబాబు గారు మానవుడు అభ్యుదయ కవిత్వం భావ కవిత్వం విప్లవ కవిత్వం స్త్రీవాద కవిత్వం దళిత కవిత్వం అనే కవిత మార్గాల ద్వారా అందరి అభ్యుదయానికి కృషి చేసినది కవుల కవిత్వమే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ జి నాగరాజు, జి రామకృష్ణారెడ్డి ఎన్ గణేష్, ఎన్ శ్రీనివాసులు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



BHAGATH SINGH DEATH ANNIVERSARY 22-03-2024

## కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలనందు 'భగత్ సింగ్' వర్ధంతి కార్యక్రమం



కుప్పం మార్చి 23 న్యూస్: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలందు భగత్ సింగ్ వర్ధంతి బి ఏ డిపార్ట్మెంట్ చరిత్ర శాఖ లో ఘనంగా కార్యక్రమంనిర్వహించారు -ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ జింకా లక్ష్మీ నారాయణ అధ్యక్షత వహించారు ప్రిన్సిపాల్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో నాటి యువత యొక్క స్ఫూర్తిని గురించి చక్కగా వివరించారు, భగత్ సింగ్ చేసిన సాహసాలు గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి. నారాయణ మూర్తి మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర, మరణించిన తీరును బ్రిటిష్ అధికారులను ఏవిధంగా ఎదురొన్నారు అని వివరించారు. తెలుగు అధ్యాపకులు చంద్రబాబు ప్రసంగిస్తూ భగత్ సింగ్ ఈ బాల్య విషయాలు, విప్లవ సిద్ధాంతాలు గురించి వివరించారు.అలాగే కళాశాల చరిత్ర అధ్యాపకులు, పౌరశాస్త్రం ,అర్థశాస్త్రంఅధ్యాపకులు వెంకటాచలం, శ్రీనివాసులు , వినోద మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనిఈ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.

8:13 am

# WOMENS DAY CELEBRATIONS 08-03-2024

